# సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలి

- నేటి హుజూర్‌నగర్ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి
- నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం


నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేశ్‌బాబు

నేరేడుచర్ల, అక్టోబర్ 30 : హుజూర్‌నగర్‌లో మంగళవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు కోరారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపునకు అంద రం కలిసి పని చేద్దామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథ కాలు, అభివృద్ధిని ప్రతి ఇంటికీ వివరించాలని సూచిం చారు. సమావేశంలో జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మాజీ ఎంపీపీ చెన్నబోయి సైదులు, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనా రాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంశెట్ల రమేశ్ బాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాగంటి మాధ వీసైదులు, చెరువు సంఘం చైర్మన్ పంగ నాగరాజు, గ్రామ శాఖ అధ్య క్షుడు కొర్రపిడత సైదులు, ప్రధాన కార్యదర్శి మిడతలపల్లి శ్రీను, వార్డు సభ్యులు వినోద్‌కుమార్, అంజ మ్మ, అంజితో పాటు వివిధ శాఖల అధ్య క్షులు ప్రధాన కార్యదర్శులు, నాయ కులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ కు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజ యవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగు లోతు కృష్ణానాయక్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా శానంపూడి సైదిరెడ్డి గెలిచాక నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందని తెలిపారు. అభివృద్ధి చేసే నేతకు ప్రతిఒక్కరూ అండగా నిల వాలని కోరా రు. ప్రజాశీర్వాద సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలా వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## మంగాపురంలో ప్రచారం

సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలని కోరుతూ గరిడేపల్లి మండలంలోని మంగాపురం గ్రామంలో బీఆర్ ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం గ్రామ ంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమ య్యారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల కృష్ణ, బొంత సైదిరెడ్డి, కుక్కడపు గుర్వ య్య, బాణోతు వెంకటేశ్వర్లు, సైదానాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లావుల నాగరాజు, సర్పంచ్ పేరబోయిన మల్లీశ్వరీవెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ నిర్మలాజగ్గు, నాయ కులు సైదులు, సక్యా పాల్గొన్నారు.

మఠంపల్లి : హుజూర్‌నగర్‌లో సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలు, తండాల్లో బీఆర్ఎస్ శ్రేణు లు సోమవారం విస్తృత ప్రచారం చేశారు. మండలంలోని చౌటపల్లిలో బీఆ ర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు పింద్రాతి కొండలు, షేక్ రహీం, బేత శివారెడ్డి, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చింతలపాలెం : హుజూర్‌నగర్‌లో సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలని జడ్పీటీసీ చింతారెడ్డి చంద్రకళ బీఆ ర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలకు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మం డల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తండోప తండాలుగా సమావేశానికి తరలిరావాలని కోరారు.


మఠంపల్లి : చౌటపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


గరిడేపల్లి : మంగాపురం గ్రామ సమావేశంలో పాల్గొన్న నాయకులు


వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

గరిడేపల్లి, అక్టోబర్ 30 : మండల కేంద్రానికి చెందిన పెండెం వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వెంకయ్య మృతి బాధాకరమని, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. అనంతరం అప్పన్నపేట గ్రామంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న లింగనబోయిన రామకృష్ణను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. అదే గ్రామంలో వివిధ కారణాలతో చనిపోయిన అమరవరపు చంద్రయ్య, పశ్య సంజీవరెడ్డి, నందిపాటి అరుణ, కానిస్టేబుల్ భూపతి శ్రీకాంత్ కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ పెండెం వీరయ్యగౌడ్, ముచ్చపోతుల కృష్ణ, ఎంపీటీసీలు కడియం స్వప్న, కడప ఇసాక్, పెండెం సుందరయ్య, పెండెం వినోద్, కానుగు నాగేశ్, పెండెం రాములు, వీరస్వామి, పలువురు నాయకులు ఉన్నారు.

## శంభులింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, అక్టోబర్ 30 : స్థానిక స్వయంభూ శంభు లింగే శ్వర స్వామి ఆలయంలో సోమ వారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున స్వయంభువుడికి పంచామృతాభిషేకాలు, మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం స్వామిని అర్చకులు కొంకపాక శివవిష్ణువర్దన్‌శర్మ, ధనుంజయ శర్మ పూలతో విశేషంగా అలంక రించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బం దితో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


ప్రత్యేకాలంకరణలో స్వయంభువుడు



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్

# సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలి

- ఇప్పటి వరకు రూ.7.50కోట్ల నగదు స్వాధీనం
- సూర్యాపేట, పల్నాడు జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమీక్ష

మఠంపల్లి, అక్టోబర్ 30 : తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సవ్యంగా జరిగేలా అంతర్రాష్ట్ర జిల్లాలు సూర్యాపేట, పల్నాడు అధికారులు సమన్వ యంతో పని చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు వెంకట్రావ్, శివశంకర్, ఎస్పీలు రాహుల్ హెగ్డే, రవి శంకర్‌రెడ్డి సూచించారు. మండలంలోని నాగార్జున సిమెంట్స్ పరిశ్రమ గెస్ట్‌హౌస్‌లో ఇరు రాష్ట్రాల బోర్డర్ జిల్లాల పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్, ఎక్సైజ్, ఇన్‌కం ట్యాక్స్ అధికారులతో సోమవారం సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే సూర్యాపేట జిల్లాలో రూ.7.50కోట్ల నగదు, బంగారంతో పాటు బెల్లం, లిక్కర్ వంటివి సీజ్ చేసినట్లు తెలిపారు. ఇరు రాష్ట్రా లకు సంబంధించి తెలంగాణలో 5, పల్నాడులో 5, ఎన్‌టీఆర్ జిల్లాల పరిధిలో 5చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు రెండు తెలుగు రాష్ట్రా లకు కలిపి ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు ఏర్పాటు చేస్తామ న్నారు. ఇరు రాష్ట్రాల్లో సంబంధాలు ఉన్న వ్యక్తులు బ్యాంకు లావాదేవీలపై నిఘా పెడతామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, జీఎస్టీ, ఎస్‌జీటీ టీములు నిరం తరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానం కలిగించే అక్రమ మద్యం, డబ్బు, బంగారం, ఇతర వాటిని వెంటనే సీజ్ చేస్తారన్నారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయా లన్నారు. సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సతీశ్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత, అడీష నల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఇరురాష్ట్రాల డీఎస్పీలు, సీఐలు, ఆర్డీఓలు, తాసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదుకు నేడు ఆఖరు

### తాసీల్దార్ ఆంజనేయులు



మునగాల, అక్టోబర్ 30 : వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కు నమోదు మంగళవారం చివరి అవ కాశమని, ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ ఆంజనేయులు కోరారు. తాసీల్దార్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18ఏండ్లు నిండిన వారు ఆన్‌లైన్‌లో ఓటు హక్కు నమోదు చేసు కోవాలని సూచించారు. సమావేశంలో ఆర్ఐ రాధారెడ్డి, సర్వేయర్ సరితారెడ్డి పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

నల్లగొండ, అక్టోబర్ 30 : నార్కట్ పల్లి మండలం అమ్మన బోలులో అక్రమంగా తర లిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐ ఆధ్వర్యంలో సోమవారం సీజ్ చేశారు. సీఐ రాకేశ్ జిల్లా కేంద్రంలోని పాత జడ్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. అమ్మనబోలుకు చెందిన ముగ్గురు వ్యక్తులు నాలుగు కాటన్ల బీర్లు, 18ఫుల్ బాటిళ్లను అక్ర మంగా తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసి నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రాఘ వేంద్ర, శ్రీనయ్య, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**10th మెమో పోయినది**

పర్వతపు గౌరి, D/o.పోతులూరు, R/o.అనాజిపురం, మం॥పెన్‌పహాడ్, జి॥సూర్యాపేట, Roll No.2230107579, March 2022 అను పేరుగల 10th మెమో అనాజిపురం నుండి పెన్‌పహాడ్‌కు ఆటోలో వెళ్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర॥ సెల్:9347830509.
NLG-

**PLOT FOR SALE**

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**WANTED**

★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777106 | చౌటుప్పల్ : 9182777638 |